01ATP17F_01ATP17F.qxd 17-01-2024 PM 11:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 18 జనవరి 2024 పేజీలు : 04

## పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి సీఎం కార్యాలయం నుంచి పిలుపు..?

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో**



శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి తాడేపల్లిలోని సీఎం కార్యాలయం నుంచి బుధవారం పిలుపు వచ్చినట్లు తెలియవచ్చింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి పిలుపు రావడంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ విషయం మార్పులు చేర్పులు చేసేందుకే చేశారా.. లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తె లియాల్సి ఉంది. ఇటీవల పుట్టపర్తి వైసీపీ నాయకుడు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాఉడతూ. ఎమ్మెల్యే శ్రీదర్‌రెడ్డిపైన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేను మార్చకపోతే వచ్చే ఎన్నికల్లో గెలుపు కష్టమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా అసమ్మతి నాయకులు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డితో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చి రెండు మూడు రోజులు కాకముందే పుట్టపర్తి ఎమ్మెల్యేకు సీఎం కార్యాలయం నుంచి పిలుపురావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## 23న ఉరవకొండకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి..?

### -బటన్ నొక్కి మహిళల ఖతాల్లో ఆసరా డబ్బు జమ చేయనున్న వైనం



**ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 23వ తేదీన ఉరవకొండకు రానున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. మహిళల సంక్షేమం, స్వవలంబన, సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆసరా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 8.71 లక్షల స్వయం సహాయ సంఘాల్లో సభ్యులుగావున్న 87 లక్షల మంది మహిళల బ్యాంకు ఖతాల్లో 4వ విడత సాయాన్ని ఆయన బటన్ నొక్కి ఇక్కడి నుంచే జమ చేయచేయనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. సీయం జగన్ ఉరవకొండ వస్తున్నారని తెలియడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్తేజం కనబడుతోంది. సామాజిక మాధ్యమాల్లో సీయంను స్వాగతిస్తూ పోస్టులు పెడుతున్నారు. కాగా ఈ విషయమై అధికారిక ప్రకటన విడుదల కానుంది.

# ప్రజా ఆరోగ్యంతో ఆటలాడుకుంటారా..

- ❖ కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రజలకు మంచి నీరు ఇవ్వలేరా..
- ❖ ఓ అండ్ ఎం అగ్రిమెంట్లను రద్దు చేయండి
- ❖ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల తీరుపై జడ్పీ చైర్మన్ ఆగ్రహం
- ❖ పలు సమస్యలను ప్రస్తావించిన ప్రజా ప్రతినిధులు
- ❖ ప్రజాప్రతినిధులు తీసుకొచ్చే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న కలెక్టర్ గౌతమి
- ❖ తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి : ఎమ్మెల్యే అనంత
- ❖ అసైన్డ్ సాగు దారులకు పట్టాలు ఇవ్వండి : ఎమ్మెల్యే సిద్దారెడ్డి
- ❖ జెజెఎంపి పనుల టెండర్లను పూర్తి చేయండి : ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి
- ❖ మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు నీరు వదలండి : ఎమ్మెల్యే మాలగుండ్ల
- ❖ గరం గరంగాసాగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం



ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త**

ప్రజా ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారా.. కలుషిత నీటిని అందిస్తున్నారని కోట్లు ఖర్చు చేస్తున్నా తాగునీటి పథకాల ఫిల్టర్ బెడ్స్‌లో ఇసుకను కూడా మార్చ లేరా అని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల తీరుపై జడ్పీ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జడ్పీ చైర్మన్ బోయ గిరిజ మ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి, అనంతపురం, కదిరి, రాప్తాడు, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత హౌసింగ్‌పై సమీక్ష నిర్వహించగా గుమ్మఘట్ట మండలంలో 20 ఇళ్లు నిర్మించామని, ఇల్లులు రాలేదని ఆ ప్రాంత జడ్పీటిసి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. లేపాక్షి జడ్పీటిసి మాట్లాడుతూ..పోరంబోకు భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం లేదని అధికారుల దృష్టికి తీసుకురాగా, ఆయా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంపై సమీక్ష మొదలవగా యల్లనూరు జడ్పీటిసి మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా విభాగానికి సంబంధించి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించి బిల్లులు రాలేదని, కొన్ని సంస్థలకు మాత్రం త్వరితగతిన బిల్లులు అవుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా విభాగం అధికారులు ఇష్టారాజ్యంగా పనులుచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు సంబంధించికాల పరిమితికి చెందిన వాటికి లక్షలాది రూపాయలు తీసుకుంటూ పాత అధికారుల సంతకాలతో రెన్యూవల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఓఆర్‌ఎం విభాగానికి సంబంధించి అగ్రిమెంట్లు ఎన్ని చేశారు, ఎప్పుడు చేశారు అని ప్రశ్నించారు. మీకు అనుకూలంగా ఉన్నవారికి త్వరితగతిన అగ్రిమెంట్ చేస్తున్నారన్నారు.

దీంతో జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు తమప్రాంతానికి చెందిన ఓ అండ్ ఎం అగ్రిమెంట్లు ఎందుకు చేయడం లేదని తమను ప్రశ్నిస్తున్నారన్నారు. మీ అవినీతి మరకలు మాకు అంటిస్తారా అని ప్రశ్నించారు. కోట్లాదిరూపాయలు ఖర్చు చేస్తున్నా శుద్ధి జలాన్ని అందించలేక పోతున్నారని మురుగు నీరు అందించేందుకు మీరు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈని సరెండర్ చేయడంతోపాటు పూర్తి స్థాయిలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు చెందిన ప్రక్రియపై విచారణ జరిపించి, అగ్రిమెంట్లను రద్దు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ఓ అండ్ ఎంకు చెందిన రికార్డులను తాము అడిగితే వాటిని చూపించడం లేదని, తప్పు జరగకుంటే అంత గోప్యత ఎందుకని ప్రశ్నించారు. ఈ దశలో జిల్లా కలెక్టర్‌గౌతమి జోక్యం చేసుకునిజాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించి పూర్తి విచారణ జరిపిస్తామని, తప్పులు ఉంటే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులు కూడా ప్రజా ప్రతినిధులు తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించేందుకై పని చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న పనులకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో బిల్లులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. తాగునీటికి సంబంధించి అదనపు నిధులు కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజల ఆరోగ్యం, తాగునీటి అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటిసమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓ అండ్ ఎం సత్యసాయి తాగునీటి పథకానికి సంబంధించిజిల్లా పరిషత్ నిధులను ఇవ్వడం జరిగిందని, ఆ నిధులను ప్రభుత్వం నుంచి తెప్పించి జిల్లా పరిషత్‌కు జమా అయ్యేలా చూడాలన్నారు.

హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఆర్‌డబ్ల్యూఎస్ కింద చేసిన పనులకు సంబందించి ప్రభుత్వం నుంచిరావాల్సిన బిల్లుల వివరాలు ఎమ్మెల్యేలకు తెలియజేస్తే తాము కూడా ప్రభుత్వంతో చర్చించి ఆయానిధులు విడుదల అయ్యేలా చూస్తామన్నారు. రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు పరిధిలో జలజీవన్ మిషన్ కింద 13 గ్రామాలకు రూ.2.90 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉందని, త్వరితగతిన ఆయా పనులు ప్రారంభమయ్యేలా టెండర్లు పిలవాలని సూచించారు. పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ మాట్లాడుతూ..మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు నీటిని వదిలితే భూ గర్భ జలాలు పెరిగి తాగునీటి అవసరాలకు తీర్చుకునేందుకు దోహదపడుతుందన్నారు. కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. అసైన్డ్ కమిటీల ద్వారా సాగులో ఉన్న రైతులకు పట్టాలు పంపిణీ చేసేందుకు అసైన్డ్ కమిటీ ద్వారా నివేదికలు పంపించినా రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో వాటి పంపిణీకి సహకరించడం లేదన్నారు. దీంతో కదిరి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన 2598 మంది రైతులకు 3,600 ఎకరాల భూమి అందకుండాపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రాన్స్‌కో విభాగానికి సంబంధించి సబ్ స్టేషన్లలో పని చేసేందుకు అవసరమైన ఆపరేటర్ల పోస్టులు స్థానికులకే ఇవ్వాలని లేదంటే సబ్ స్టేషన్‌ఎదుట ఆందోళన చేస్తామని జడ్పీటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి ఎంపిపి కార్యాలయంలో రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా పలువురు సభ్యులు తమప్రాంతాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులకు జడ్పీ చైర్మన్, కలెక్టర్‌లు ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జయహో బిసి కార్యక్రమం

### -తరలివచ్చిన టిడిపి జిల్లా నాయకులు, పల్లె, పార్థ, నిమ్మల, అంబిక



బహిరంగసభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**అమడగూరు, జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి ఆలయం వద్ద బుధవారం చేపట్టి జయహో బిసి కార క్రమం ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయం వద్ద నుండి బయలుదేరి కస్సంద్రం, మహమ్మదాబాద్, జెకెపల్లి, కొట్టువారిపల్లి, తుమ్మల, పూలకుంటపల్లి, గుండువారిపల్లి, చీకిరేవులపల్లి, చినగానిపల్లి పంచాయతీల్లో నిర్వహించిన బైకుర్యాలీలో వేలాది మంది టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గ్రామాల్లె మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపై పూల వర్షం కురిపించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ బిసిలకు చేసిన సేవలను చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి, ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, కొల్లకుంట అంజనప్పలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన టిడిపి కార్యకర్తల అభిమానుల సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు పార్థసారధి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బిసిలకు ప్రాధాన్యత కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందన్నారు. బిసిల్లో ఐక్యత రావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంతో మందికి మంత్రి పదవులు, జిల్లా చైర్మన్లు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిల స్థానం కల్పించారని అలాంటి తెలుగుదేశం పార్టీకి ఎల్లవేళలా వెన్నంటూ వుంటూ పెద్దఎత్తున అభ్యర్థులను గెలిపిస్తున్నారని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తూ వారికి వస్తున్న కార్పోరేషన్ సబ్సిడీలు కూడా రద్దు చేశారని ఇలాంటి ప్రభుత్వానికి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు దేవర శ్యాంబాబు, బిసి జిల్లా అధ్యక్షులు రంగయ్య, తలారి రంగయ్య, సామకోటి ఆదినారాయణ, జనసేన అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి రామచంద్ర, వడ్డెర సంఘం అధ్యక్షులు కిష్టప్ప, బొట్టు సుధాకర్, పీట్ల సుధాకర్, అంజనప్ప, కొమ్మర రెడ్డప్ప, టైలర్ రమణ, రాజు, భాస్కర్‌రెడ్డి, కాసుల వెంకటరమణ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి, కుమార్‌రెడ్డి, నారాయణస్వామి, చలమయ్య, చెన్నప్ప, రామాంజులు, మూర్తి, అంజి, శీన, రాము, మల్లి, మారుతి, తదితర బిసి నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అనుబంధాలను ఒడిసి పట్టి.. ఆనందాల తలుపు తట్టి..!



బంధుగణమంతా ఒకచోట చేరి..బాంధవ్యాలను మదిలో చేర్చి.!

**యాడికి(తాడిపత్రి), జనవరి 17 ప్రభాతవార్త**

సమాజంలో చాలా మంది ఎప్పుడూ తెరచి ఉండే ఆనందపు తలపులను పట్టించుకోరు. తమ వృత్తి ఉద్యోగాలు, దైనందిన కార్యకలపాల ఒత్తిళ్లలో మునిగి మూసి ఉన్న విషాదపు ద్వారాలను తడుతుంటారు. తద్వారా వ్యక్తిగత, కుటుంబ సంతోషాలకు దూరమవుతుంటారు. ఇవి క్రమేపీ జీవితాలను నిస్సారంగా మారుస్తాయని గ్రహించరు. పనులు ఎప్పుడూ ఉండేవే..ఒత్తిళ్లు కూడా అసహజమేమీ కాదు. దీన్ని గుర్తించి మనసులోకి సంతోషాన్ని, ముఖంలోకి నవ్వును ఆహ్వానించాలి. అప్పుడు ప్రతి ఇళ్లు ఓ హరివిల్లే అవుతుంది. దీనికి కావాల్సిందల్లా కాసింత ప్రణాళిక, ఇంకాస్త ఆచరణ మాత్రమే. వీటిని తూచా తప్పక ఆచరించిన రాయలచెరువులోని మోటుపల్లి జయరాములు బంధుగణం సంక్రాంతి పర్వదినాన సంతోషాన్ని మూట గట్టుకున్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా వీరంతా వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నప్పటికీ ప్రతి సంక్రాంతిని ఆనందం కోసం వినియోగించుకుంటారు. ఏటా సంక్రాంతి పండుగ రోజు ఎన్ని పనులున్నా పక్కన పెట్టి బంధుగణమంతా ఒకచోట కలుస్తారు. కష్టసుఖాలను పంచుకుంటూ ఒకరికొకరు తోడుగా ఉన్నామనే భరోసాను పొందుతుంటారు. ప్రతి ఏటా ఈ విధంగా తమ ఆనందాలను, అనుబంధాలను మదిలో పదిల పరుచుకుంటారు.

## రేపు అనంతపురంలో యోగి వేమన విగ్రహ పునఃప్రతిష్ట

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట సర్కిల్‌లో యోగి వేమన విగ్రహపునః ప్రతిష్ట కార్యక్రమాన్ని యోగి వేమన రెడ్డి సేవా సంఘం వార్డు నిర్వహిస్తున్నారు. ఈ నెల 19తేదిన ఉదయం 8 గంటలకు యోగి వేమన జయంతి జయంతిని దృష్టిలో ఉంచుకుని అదే రోజు వేమన విగ్రహాన్ని పున ప్రతిష్ట కార్యక్రమాన్ని అనంతపురం యోగి వేమన రెడ్డి సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డిప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి ఇతర కమిటీ వారి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తున్నారు. గతంలో టవర్ క్లాక్ వద్ద వేమన విగ్రహం ఉండేది. రోడ్ విస్తరణ సందర్భంగా మార్పు జరిగింది. వేమన జయంతి, పున:ప్రతిష్ట చేయడం జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.

## తెలుగుదేశంలో టికెట్ల విషయాన్ని చంద్రబాబు త్వరగా తేల్చాలి

- టికెట్లు ఎవరికనేది కేటాయిస్తే జనంలోకి తిరుగుతారు
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి
- పెద్దవడుగూరు మండలంలో బస్సుయాత్ర ప్రారంభం



విలేకర్లతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో**



తాడిపత్రి మాజీ శాసనసభ్యులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పెద్దవడు గూరు మండలంలో బస్సు యాత్ర ప్రారంభించారు. తాడిపత్రి పట్టణం లోని జెసి కార్యాలయం నుంచి కాన్వాయ్‌తో పెద్దవడుగూరు మండ లానికి చేరుకున్నారు. కిష్టిపాడు, లక్ష్మంపల్లి, పెద్దవడుగూరులో ప్రదర్శన నిర్వహించారు. పెద్దవడు గూరు మండలంలోని మిడుతూరు వద్ద డాబా వద్దకు చేరుకుని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి, బస్సు యాత్రను ప్రారంభించారు.



పెద్దవడుగూరు మండలంలో గ్రామాల్లో పర్యటిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి జెసి.అస్మిత్‌రెడ్డి

18వ తేదిన కొండూరు, వీరనపల్లి, నాగలాపల్లి, కొట్టాలపల్లి, 19న గోపురాజుపల్లి, మురికితాళ్ల, చిత్రచేడు గ్రామాల్లో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ విధంగా వివిధ గ్రామాల్లో బస్సు యాత్రను చేపట్టనున్నారు. మొదటి రోజు జరిగిన కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రినియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు., ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేజెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో

మిగతా 4లో...

## డబ్బు సంచులతో వస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త

- ❖ పరాయివారి ఆలోచన మనకు అవసరమా..
- ❖ రాచరిక పోకడాలను అవలంభిస్తున్న వైసీపీ
- ❖ కుల మతాల మోజులో పడవద్దండి
- ❖ పేదలకు పెత్తందార్లకు జరిగే యుద్ధమే
- ❖ పార్టీలోకి చేరిన వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు
- ❖ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

**కదిరి, జనవరి 17 ప్రభాతవార్త**

డబ్బులు విచ్చల విడిగా ఉంది. కదిరి నియోజకవర్గంలో పెత్తనం చెలియిద్దామన్న ఆలోచనలో ఉన్నారు. వచ్చే మూడు రోజులపాటు కదిరిలో తిష్టవేసి ఈ తంతు జరిగే విధంగా చూస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గాండ్ల పెంట మండలం నుంచి వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పలువురు చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి కందికుంట వెంకట ప్రసాద్ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క దిరి నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో ఆలోచన చేసుకోవాలని రాజకీయంగా రూపురేఖలు గమనిస్తూ వస్తే స్థానిక నాయకత్వం మీద నమ్మకం లేక పక్క జిల్లాలు, నియోజకవర్గాల వారు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీలో అదే రకమైన ఒరంబడిక ఉండేదని నేను వచ్చిన తర్వాత దానికి ముగింపు పలికామన్నారు. వైసీపీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోందన్నారు. ఎందుకు ఈ రకమైన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయో వైసీపీ శ్రేణులు నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీకు ఏ



పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్

మాత్రం ప్రమేయం లేనటువంటి వారిని తీసుకొచ్చి మీపై రుద్దాలన్న ప్రయత్నం జరుగుతోందని గుర్తు చేశారు. నాయకత్వం అంటే సార్వభౌమ అభివృద్ధి, అన్ని రకాలుగా కాపాడుకునే లక్షణాలు కలిగి ఉండాలని ఏ మాత్రం ఆ లక్షణాలు లేనటువంటి నాయకునికి లక్షణాలు ఉండాలని టికెట్ ఇచ్చే క్రమంలో ప్రకటిస్తే తదుపరి వచ్చినటువంటి

మిగతా 4లో...

## సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి
- అట్టహాసంగా జయహోబిసి సదస్సు
- పాల్గొన్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**

సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యమవుతుందని అనంతలో అగ్రవర్ణాలకు తప్ప ఏనాడైనా మిగతా సామాజిక వర్గాలకు వైసీపీ సీటు ఇచ్చిందా అని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం 5వ రోడ్డులో జయహో బిసి సదస్సు అట్టహాసంగా నిర్వహించారు. నగర బిసి అధ్యక్షులు సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మాజీ మ ంత్రి కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అంటేనే కులమతాలకు అతీతమని, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సామాజిక సమతుల్యత లోపించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిసి వర్గాకలు రాజకీయాల్లో పెద్ద పేట వేశారని, సామాజిక సమతుల్యత పాటించారన్నారు. గత ప్రభుత్వంలోనే అనంతపురం అభివృద్ధి చెందిందని సుభాష్‌రోడ్డు, గుత్తిరోడ్డు, నిర్మాణం కోసం గతంలో కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడుకు అనేకే మార్లు వినతిపత్రాలు అందించి మంజూరు చేయించామన్నారు. అప్పట్లో ఎన్నికలు రావడంతో టెండర్లపిలవలేకపోయామని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే



నాయకులకు స్వాగతం పలుకుతున్న టిడిపినేతలు

వెంకటరామిరెడ్డి అంతా తానే చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని, టిడిపితోనే నగరం అభివృద్ధి సాధ్యమైందని ఎన్టీఆర్ మార్గ్, చెరువు కట్ట రోడ్డు, జన్మభూమిరోడ్డు, ఇలా నగరంలో రోడ్లన్నీ తామే వేశామన్నారు. 72 ఎకరాల్లో శ్రమదానంతో నిర్మించిన పార్కును తాను ఎమ్మెల్యేగా అయ్యాక 100 ఎకరాల్లో శిల్పారామంగా అభివృద్ధి చేశామని, రంజాన్ బక్రీద్ సమయాల్లో వేలాది మంది ముస్లింలు అక్కడికి వచ్చేవారని ప్రస్తుతం దానిన అద్వానంగా మార్చారన్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేశామని, ఒకనాటికి పేకాట క్లబ్బులు ఎన్టీఆర్ కల్చరల్ మ్యూజియంగా అభివృద్ధి చేశామని, పిటిసితో పాటు 120 కోట్లతో 12 ఎలివేటెడ్ రిజర్వాయర్‌లో నిర్మాణం చేసి నగరానికి 30 సంవత్సరాలు తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు

మిగతా 4లో...

## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు



సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపిక

**హిందూపురం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వవార్డు ముక్కడిపేటలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రతులను ప్రజలకు అందచేసి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోను లేనటువంటి విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని అర్హత ప్రమాణికంగా ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రోషన్‌అలీ, షాజియా, ఆసిఫ్, మల్లికార్జునగౌడ్, నాగేంద్రబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రతిపాదనలు వెనక్కు తీసుకోవాలి




నిరసన తెలుపుతున్న డ్రైవర్లు

**హిందూపురం, జనవరి 17 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన న్యాయ సంహిత ప్రతిపాదనలను వెనక్కు తీసుకోవాలని బుధవారం లారీ డ్రైవర్లు, హెల్పర్లు ఆటో డ్రైవర్ల అసోసియేషన్ నిరసన చేపట్టారు. పట్టణంలోని ఆల్‌హిలాల్ పాఠశాల నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియా ట్రక్ డ్రైవర్లు, హెల్పర్స్ సత్యసాయి జిల్లా కన్వీనర్ న్యాయవాది శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ల, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**హిందూపురం, జనవరి 17 ప్రభాతవార్త**

ఏపి ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్‌పై దాడి చేసిన హిందూపురం ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ యువసేన ప్రధాన కార్యదర్శి రాళ్ల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సమావేశమై మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుల్ మహేష్‌పై తక్షణమే కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి రవికుమార్‌కు న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

## సమైక్యకు ఉత్తమ అవార్డు

**హిందూపురం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త**



డాక్టర్ కేశవులు

సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమైక్యకు ఉత్తమ సమైక్యగా గుర్తిస్తూ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ మేరకు అఖిల భారత చిన్నపిల్లల వైద్యులు సమైక్య ముంబై కేంద్ర కార్యాలయం నుండి సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమైక్య అధ్యక్షులు డాక్టర్ కేశవులు ఒక సందేశాన్ని పంపించారు. ఈ నెల 24 నుండి 28వతేదీ వరకు కొచ్చిన్‌లో జరిగే జాతీయ చిన్నపిల్లల వైద్యుల సమైక్య సదస్సులో సత్యసాయి జిల్లా సమైక్య ఈ అవార్డు అందుకోనుంది. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ గుర్తింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం



జ్యోతులు మోస్తున్న యువకులు

**హిందూపురం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త**

పట్టణంలో రెండవ వార్డు చౌడేశ్వరికాలనీలో బుధవారం వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ చేశారు. ఈ ప్రాంతానికి చెందిన యువకులు భక్తిశ్రద్ధలతో తలపై జ్యోతులను ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార క్రమంలో ఆలయ ధర్మకర్త, వార్డు కౌన్సిలర్ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులో పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు

**అగళి, జనవరి 17 ప్రభాతవార్త**

నవ్యాంధ్ర ప్రదేశ్‌లో ఎన్నికల దృష్ట్యా కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన దాదాపు 10 రోజుల క్రితమే పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఎన్నికలప్పుడు కర్ణాటక ప్రాంతం నుంచి డబ్బు, మద్యంతోపాటు, ఆయుధాలు లాంటివి ఆంధ్ర ప్రాంతానికి చేరకుండా ముందస్తుగా చెక్‌పోస్టును ఏర్పాటు చేసి నిశితంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. పి బ్యాడిగెరకు వంద మీటర్ల దూరంలో సరిహద్దులో కర్ణాటక పోలీసులు కూడా వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

## దేవాలయం పక్కనే డంపింగ్‌యార్డ్

- దుర్వాసనగా మారిన ఆలయ ప్రాంతం
- లబోదిబో మంటున్న పాదచారులు



ఆలయం పక్కనే చెత్తాచెదారం

**చిలమత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపాన గల బైరేకుంట చెరువు వద్ద వెలసిన ఓ ఆలయం వద్ద డంపింగ్‌యార్డు ఏర్పాటు కావడంతో ఆ దేవాలయం ప్రాంతం అంతా దుర్వాసన వస్తోంది. దీంతో వేకువజామున మార్నింగ్‌వాక్‌కు వచ్చే ప్రజలకు దుర్వాసన వస్తుండడంతో ఆ వైపు వెళ్లాలంటే వాళ్లు ముక్కులకు వేళ్ల వేసుకుని ముందుకు నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ డంపింగ్‌యార్డుకు కూతవేటు దూరంలోనే ప్రభుత్వ కళాశాల, కస్తూరిబా విద్యాలయం వుండడంతో వారికి కూడా ఈ సెగ తప్పలేదు. చెరువులో ఖాళీ ప్రదేశం వున్న ఆలయ పరిసర ప్రాంతం అనే ఇంకిత జ్ఞానం లేకుండా పంచాయతీ అధికారులు ఆలయం ముందు వెనుక చెత్తా చెదారంతో డంపింగ్‌యార్డు ఏర్పాటు హిందువుల మనోభావాలు దెబ్బతినేటట్లుగా వున్నాయని కొంత మంది ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇదే అదునుగా చేసుకున్న కొంత మంది వ్యక్తులు చికెన్ షాపుల్లో వుండే వ్యర్థాలతో పాటు కోడి ఈకలను ఆలయం వద్దే వేస్తుండడాన్ని అధికారులు ప్రశ్నించడమే మరిచారు. డంపింగ్‌యార్డు ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని చెరువు స్థలంలోపల సంఖ్యల ఎకరాల్లో ఖాళీ భూమిగా వున్నను ఆలయం వెనుక, పక్కనే డంపింగ్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయం వద్ద కాకుండా కిలోమీటర్ దూరంలో చెరువులోనే డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## పిడిఓలూ ప్రజల సమస్యలపై స్పందించండి

ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ సూచన



జన సంస్కరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

**పావగడ, జనవరి 17 ప్రభాతవార్త**

గ్రామ పంచాయితీలోని ప్రజా సమస్యలపై పిడిఓలు స్పందించాలని ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ పిడిఓలకు సూచించారు. బుధవారం అరసికెరె, మ ంగళవారం గ్రామ పంచాయితీలో నిర్వహించిన జన సంపర్క సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్న ఉద్దేశ్యమే జనసంపర్క సభ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని వాటిని ప్రజలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఐదు కెజిల బియ్యం ఇస్తూ ఐదు కేజీలకు డబ్బులు వేస్తున్నట్లు తెలపడంతో డబ్బులు వద్దని ఐదు కెజిలు బియ్యం ఇవ్వాలని మహిళలు ఎమ్మెల్యేని కోరారు. తాలూకాలో నిరుపేదలు అధికంగా ఉన్నారని గ్రామ పంచాయితీకి 100 ఇల్లు ఇచ్చేలా నియోజకవర్గానికి 3500 ఇళ్లను అడిగామని వెయ్యి ఇండ్లు మంజూరు చేస్తామని సంబంధిత మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎలాగైనా కనీసం 2500 ఇండ్లనైనా మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంగళవాడ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు. అరసికెరలో నూతన గ్రామ పంచాయితీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. మంగళవాడ నూతనంగా నిర్మించిన రెవెన్యూ కార్యాలయం, పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరదరాజు, ఈఓ జానకీరామ్, తాలూకాలోని వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## టీకాలపై అవగాహన



టీకాలను గురించి వివరిస్తున్న డాక్టర్ శివానంద

**అగళి, జనవరి 17 ప్రభాతవార్త**

మండల పురిధిలోని ఇరిగేపల్లి వెల్‌నెస్ సెంటర్‌లో వ్యాధి నిరోధక టీకాల గురించి డాక్టర్ శివానంద అవగాహన కల్పించారు. టీకాలతోపాటు పౌష్టికాహారం, సీజనల్ వ్యాయధులను గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చిన్నారులకు తప్పకుండా టీకాలను వేయించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సిబ్బంది నరసారెడ్డి, మంజుళ, సువర్ణ, మహాలక్ష్మి, రత్నమ్మ, జయమ్మలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై సెబ్ దాడులు

**పుట్టపర్తి, జనవరి 16, ప్రభాతవార్త**



పట్టుబడ్డ అక్రమమద్యం చూపుతున్న సెబ్ అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సెబ్ అధికారులు అక్రమ మద్యంపై బుధవారం దాడులు నిర్వహించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ పుట్టపర్తి అధికారులు రెండు ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి 49 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. పుట్టపర్తి సెబ్ పరిధిలో 1 కేసు నమోదు చేసి 24 కర్ణాటక మద్యం పాకెట్లు, చెన్నేకొత్తపల్లిలో 1కేసు నమోదు చేసి 10 కర్ణాటక మద్యం పాకెట్లు, తనకల్లులో ఒక కేసు నమోదు చేసి 40 కర్ణాటక మద్యం పాకెట్లు, పెనుకొండ సెబ్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 25 కర్ణాటక మద్యం పాకెట్లు, ధర్మవరం సెబ్ పరిధిలో 1 కేసు నమోదు చేసి 25 కార్నటక మద్యం పాకెట్లు, తూము కుంట చెక్‌పోస్టు వద్ద ఒక కేసు నమోదు చేసి 120 కర్ణాటక అక్రమ మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయ అధికార వర్గాలు తెలిపాయి.

## ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి

**అగళి, జనవరి 17 ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు జనవరి 18 గురువారం అగళి బస్టాండ్ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. వర్ధంతి వేడుకలకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- కడపజోన్ ఛైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల



అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జనవరి 16, ప్రభాతవార్త**

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ఆర్‌టిసి కడప జోన్ ఛైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల పేర్కొన్నారు. బుధవారం ఆమె పుట్టపర్తి ఆర్‌టిసి డిపోను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ నెల 19న విజయవాడలో స్మృతి వనంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల సామాజిక న్యాయంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ది చాటుకున్నారన్నారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ విగ్రహావిష్కరణకు డిపో ఉద్యోగులు హాజరుకావాలని ఆమె కోరారు. ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందని, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. ముఖ్యమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎ పెద్దన్న, ఆర్‌టిసి సెక్షన్ అధికారి ఉమాదేవి, ఎపిఎస్‌సి ఎస్‌టి అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధి బాబన్న, ముత్యాలు, నరసింహులు, రమణప్ప, ప్రసాద్, గ్యారేజీ సిబ్బంది, డిపో ప్రతినిధులు పాల్గొన్నారు.

## 19న ఇంజనీరింగ్ కార్మికుల చలో విజయవాడ



ఇంజనీరింగ్ కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

**పుట్టపర్తి రూరల్, జనవరి 16, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులు చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 19న చలో వవిజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, సిఐటియు పట్టణ కార్యదరి ్శ పైపల్లి గంగాధర్‌లు పేర్కొన్నారు. బుధవారం ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులతో మున్సిపల్ కార్యాలయం ముందు చర్చలు నడిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వివిధ పనులు చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవోలపై విజయవాడలో రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వర్ రావు, ఆయా జిల్లాల నాయకులు పాల్గొంటారని, ఈ సదస్సు ప్రధానంగా ఇంజనీరింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను నిర్ణయిస్తారన్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు, నాయకులు కమీషనర్ రాంభూపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు గణేష్, రమణ, రామదాసు, పోతులయ్య, శివ పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



మున్సిపల్‌చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. బుధవారం గుత్తిఆర్‌ఎస్‌లో జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేరు నమోదు చేసుకున్న వారికి వైద్యసేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ప్రజారోగ్యభద్రత జగనన ్న ఆరోగ్య సురక్షతో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ వరలక్ష్మియాదవ్, వైద్యులు బిందుభార్గవి, విష్ణుమూర్తి, రాముడు, కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, మేనేజర్ మురళీధర్, రెడ్డప్ప, ఇమాంహుసేన్, వెంకటరెడ్డి, చంద్రశేఖర్, రాజేష్, సురేఖ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని నమ్ముకుంటే నోటికి మట్టే అంటూ నిరసన

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విపక్షనేతగా వుంటూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయినప్పటికి తమ సమస్యలు తీర్చలేదని తమకు కడుపు నిండా అన్నం కాదు మట్టి తినాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వారు చేపట్టిన సమ్మె బుధవారంకు 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు శిబిరంలో మట్టి తింటూ నిరసన తెలిపారు. తక్షణం ఎస్మా చట్టం తొలగించాలని సిడిపిఒ నాగమణికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిర్మల, రామకృష్ణ, రమేష్, మల్లికార్జున, యూనియన్ నాయకులు గంగా, కళ్యాణి, పార్వతి, జయలక్ష్మి, శోభ, బావమ్మ, రోజ్‌మేరీ, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.



మట్టి తింటూ నిరసన తెలుపుతున్న దృశ్యం

## పల్లె పల్లెకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర



నూతన క్యాలెండర్‌ను ఆవిస్కరిస్తున్న దృశ్యం

**కంబదూరు,జనవరి 17,ప్రభాతవార్త**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అభివృద్ధిని పల్లె పల్లెకు తీసుకెళ్లడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముఖ్య ఉద్దేశమని బిజేపి నాయకులు పేర్కొన్నారు. కంబదూరు మండలం పరిధిలోని నూతిమడుగు,రాంపురం గ్రామలలో బుధవారం బిజేపి మండల కన్వీనర్ గోపాల్,సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ చక్రవర్తి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు,వాటి అభివృద్ధి గూర్చి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.అనంతరం 2024 వికసిత్ భారత్ సంకల్పయాత్ర బీజేపి నూతన క్యాలెండర్‌ను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్‌రాజు,వైద్య సిబ్బబంది,బీజేపి కార్యకర్తలు రవి పాల్గొన్నారు.

## గుంతలను పూడుస్తారా? మమ్ములను పూడ్చమంటారా??

- గుంతలమయమైన రోడ్లపట్ల స్పందించిన మాజీ ఎంఎల్ఏ



ఆర్‌అండ్‌బి డిఇకి లేఖ అందజేస్తున్న గోనుగుంట్ల అనుచరవర్గం

**ధర్మవరం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లలో ఏర్పడిన గుంతలను మీరు పూడ్చుతారా? లేకపోతే తమను పూడ్చమంటారా? అంటూ మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆర్‌అండ్‌బి అధికారులను నిలదీశారు. నియోజకవర్గ పరిధిలో గుంతలమై ప్రయాణాలకు ఇబ్బందిగా మారిన రోడ్ల పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బి అధికారులకు లేఖ రాశారు. ఆ లేఖను గోనుగుంట్ల అనుచరులు అధికారులకు అందజేశారు. అధికారులు అనుమతి ఇస్తే తన సొంత నిధులతో రోడ్లలో ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రయాణ యోగ్యంగా మారుస్తామని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడిన మోకాలిలోతు గుంతలలో వాహనాలు దిగి ఎక్కాలంటే డ్రైవర్లు ఇక్కట్లపాలవుతున్నారని ఆయన వాపోయారు. పలుమార్లు జరిగిన రోడ్ల ప్రమాదాల్లో పలువురు గాయాలపాలైన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయన్నారు. తన పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా 368 కిలోమీటర్ల రోడ్లు నిర్మించామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఎక్కడైనా రోడ్లలో గుంతలు ఏర్పడంకానీ మరమ్మత్తులు అవసరమైన సందర్భంలో కానీ అధికారులతో సమీక్షించి గోనుగుంట్ల ఎప్పటికప్పుడు రోడ్ల పునరుద్దరణ జరిపించేవారని గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, గొట్లూరు చంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా లేఖను అందుకున్న డిఇ నాగపుల్లమరావు మాట్లాడుతూ ఈ లేఖ విషయం ఉన్నతాధికారులకు పంపి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పుట్టపర్తి నుండి నాగలూరు వరకూ రోడ్డు పునరుద్దరణ పనులు మంజూరు అయ్యాయని, రెండు రోజుల్లో టెండర్ ప్రక్రియ కూడా పూర్తవుతుందని తెలిపారు. కొద్దిరోజుల్లోనే రోడ్డు అభివృద్ధికి నోచుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

**బ్రహ్మసముద్రం జనవరి 17 ప్రభాతవార్త**

మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణాకార్యక్రమును ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ దాసానాయక్,ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు,పిర్ ఇంజినీర్ విజయక్రిష్ణ, అర్‌డబ్లూ ఇంజినీర్ సుబ్బరాయుడు శిక్షణా కార్యక్రమును నిర్వహించారు, శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎరడికెర,పాలవెంకటాపురం,పడమటి కోడిపల్లి,యస్‌కోండాపురం,భైరసముద్రం,నాగిరెడ్డిపల్లి,బ్రహ్మసముద్రం పంచాయితీల కార్యదర్శులు,సర్పంచ్‌లు,ఎంపిటీసీలు,ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో శిక్షణా కార్యక్రమును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ప్రణాళిక వివరించారు మండల అభివృద్ధిపనులు గుర్తించడంలో మెదటి ప్రాదాన్యతగా తాగునీటి అవసరాలకు ప్రత్యేకశ్రద్ధచూపి మిగతావాటిని గుర్తించాలని అన్నారు.

## శంకుస్థాపన చేసి నాలుగు సంవత్సరాలైనా పట్టించుకోరా : జడ్‌పిటీసి ప్రభావతి



జడ్‌పి సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటీసి

**బ్రహ్మసముద్రం జనవరి 17 ప్రభాతవార్త,**

మండలంలోని పోలేపల్లినుండి బీటీపికి తారురోడ్డు నిర్మాణంకోసం శంకుస్థాపనచేసి నాలుగేళ్ళు గడిచినా తారురోడ్డువేయకపోవడంపై బ్రహ్మసముద్రం జడ్‌పిటీసి ప్రభావతి మండిపడ్డారు.అనంతపురం జడ్‌పి సర్వసభ్యసమావేశానికి హాజరైన జడ్‌పిటీసి మండల వ్యాప్తంగా రోడ్లులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు బీటీపికి వెళ్ళదానికి తారురోడ్డు నిర్మాణం కోసం ఇప్పటిమంత్రి చేతులమీదుగా శంకుస్థాపన శంకుస్థాపనచేసి నాలుగు సంవత్సరాలు గడిచినా తారురోడ్డు వేయకుండా బీటీపి ప్రాజెక్టుకు వెళ్ళాలంటే గుంతలమయంగావున్న రోడ్డులో వాహనదారులు పక్కనేవున్న కాలువలో పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని అన్నారు.మండల వ్యాప్తంగా విద్యుత్‌వైర్‌లు ఇళ్ళపైన చేతులకు అందేలావున్నాయని వైర్లుతగిలి ప్రజలు కరెంట్‌షాక్‌కు గురౌతున్నారని సంభందిత విద్యుత్ అధికారులు స్పందించాలని సభకు వివరించినట్టు జడ్‌పిటీసి ప్రభావతి తెలిపారు.సభదృష్టికి తీసుకొచ్చిన అంశాలను అధికారులతో వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపినట్టు తెలిపారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని ఒకరు మృతి

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

పట ్టణంలోని బిసికాలనీ సమీపంలోని పెట్రోల్ పంపు ఎదురుగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్రగాయాల య్యాయి. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన ఓబుళనాయుడు అలియాస్ చిన్నోడు (45) అనే వ్యకి గ్రామ మాజీ ఎంపిటిసి రామచంద్రతో కలిసి తురకపల్లిలో జరిగిన దేవరకు హాజరై బైకుపై తిరిగి వస్తున్నారు. పెట్రోల్‌పంపు సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో ఓబుళనాయుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా రామచంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బాధితున్ని స్థానిక చికిత్స అనంతరం అనంతపురంకు తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ నబీరసూల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలుకిందపడి యువకుడు మృతి

**గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని తురకపల్లి క్రాస్ వద్ద వున్న రైల్వేట్రాక్‌పై గుర్తుతెలియని యువకుడు రైలుకిందపడి మృతి చెందాడు. ఇతను ఏ ప్రాంతానికి చెందినవాడో తెలియరాలేదు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడ లేక ప్రమాదవశాత్తు రైలుకిందపడి మృతి చెందాడా అన్నది తెలియాల్సి వుంది. ఈ సంఘటనపై జిఆర్‌పి పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రైలుకిందపడి మృతి చెందిన యువకుడు

# తెలుగు జాతి పౌరుషాన్ని దశ దిశలా చాటిన ధీరుడు ఎన్టీఆర్

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - నేడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

తెలుగు జాతి పౌరుషాన్ని దశ దిశలా చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. లలిత కళాపరిషత్‌లో ఉదయం తొమ్మిదిన్నర గంటలకు రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాలులు కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం లలిత కళాపరిషత్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నార. సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీ నటులు శివాజీ నాగినీడు, పాల్గొంటారని, పెద్ద ఎత్తున తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

# తురకపల్లిలో పెద్దమ్మ ఊరు దేవర మహోత్సవ కార్యక్రమం

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి సీనియర్ నేత పిజెఆర్

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్ నియోజకవర్గం గుత్తి మ ండలం తురకపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ పెద్దమ్మ ఊరు దేవర మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక టిడిపి సీనియర్ నేత పిజెఆర్ ట్రస్టు చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. జీవానందరెడ్డిని పూలమాలలతో తప్పెట వాయిద్యాలతో శాలువాతో సన్మానించి ఘనంగా గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి పెద్ద మ్మ స్వామి వారిని దర్శించుకున్నారు. పుర వీధులలో తిరిగి ప్రజలతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు నారా చంద్రబాబునాయుడు దేనని, ప్రజలకు వివరించారు. జీవానందరెడ్డి రాకతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విజయ్‌భరత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, నారాయణ స్వామి, ప్రసాద్‌రెడ్డి, చంద్రహాసన్‌రెడ్డి, నల్లప్ప, గురునాథ్‌రెడ్డి, మల్లి కార్జున, సూరి, ఉమేష్‌రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, వీరప్ప, గోపాల్, సురేంద్ర, సూరి నారాయణ్‌రెడ్డి, మున్నా, వేణు, కరతి కొండ సూరి, సుధాకర్, మహేంద్ర మస్తాన్, హరి, అశోక్, హనుమంతరెడ్డి, సుంకిరెడ్డి, ఫణీంద్ర భూపతి, వెంకటేష్, నబి రసూల్, బాషా, అభి, మనోజ్ కుమార్, కుమార్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీదుర్గమ్మ ఊరిదేవర మహోత్సవంలో పాల్గొన్న పిజెఆర్

# నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా ఫాతిమా

అనంతపురం రూరల్, జనవరి 17 ప్రభాతవార్త:

సత్యసాయి జిల్లా నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా రిటైర్డ్ డీఎస్పీ భార్య ఫాతిమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లాలా అధ్యక్షులు టి.నబీరసూల్, దాదా కలంధర్‌లు తెలిపారు.గురువారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ సమీపంలో గల నూర్ బాషా దూదేకుల ముస్లీం సంఘం కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగారిటైర్డ్ డీఎస్పీ భార్య ఫాతిమాను దూదేకుల కుల సంఘ సభ్యులు అందరు కలసి ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. సత్యసాయి జిల్లాలో నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం అభి వృద్ధికి కృషి చేసి నూర్ బాషా దూదేకుల ముస్లీం కులస్థుల సమస్యలపై పోరాటం చేసి వారికి నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరానికి పాటుపడాలని ఫాతిమాకు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన మహిళా అధ్యక్షురాలు ఫాతిమా మాట్లాడుతూ నామీద నమ్మకంతో సత్యసాయి జిల్లా నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా కులస్థులు ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్యసాయి జిల్లాలోని నూర్ బాషా దూదేకుల ముస్లీంల సమస్యలను ఉమ్మడి జిల్లా,రాష్ట్ర సంఘాల దృష్టికి తీసు కపోయి వారి సమస్యలు పరిష్కరానికి కృషి చేసి జిల్లాలోని కుల స్థులందరికి కలుపుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.నా ఎంపికకు సహక రించిన సంఘ నాయకులకు, నూర్ బాషా దూదేకుల ముస్లీం కులస్థులకు పేరుపేరున కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూర్ బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాలా అధ్యక్షులు కులస్థులు, మహిళాలు అందరు నూతన అధ్యక్షు రాలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అనంత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎం.డి కలంధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ డిసి అల్లీపీరా ,సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గఫూర్, ఉపాధ్యక్షులు పి.రహీమ్, రామాంజినేయులు,గౌ.అధ్యక్షులు మస్తాన్ వలి,పి.నిజాం, రామాంజి, ఇసి మెంబర్లు కుళ్ళాయప్ప, అధిక సంఖ్యలో మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ఫాతిమాను సన్మానిస్తున్న దృశ్యం

# యువనేత ప్రణయ్‌రెడ్డి పిలుపుతో సామాజిక సమతా సంకల్ప సభకు భారీగా జన సమీకరణ

కూడేరు, జనవరి 17 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నుంచి జనవరి 19వ తేదిన జరుగు సామాజిక సమత సంకల్ప సభ, సామాజిక న్యాయ మహా శిల్పం, ఆవిష్కరణ కార్యక్రమానికి కూడేరు మండలం నుంచి ఎస్సీ సామాజిక వర్గ కార్యకర్తలను పెద్ద ఎత్తున సభకు తరలించుతున్నట్లు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజినేయులు, జేసిఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సింగల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, ఇప్పేరు ఎంపిటిసి రమేష్, వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ఎల్సీ సంగప్ప, విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు, జనవరి 19వ తేదిన సాయంత్రం 4 గంటలకు విజయ వాడలో నిర్వహించనున్న సామాజిక సమతా సంకల్ప సభ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమను విజయవంతం చేసే క్రమంలో, ఎస్సీ సామాజిక వర్గ కార్యకర్తలను పెద్ద ఎత్తున సభకు కూడేరు మండలం నుంచి క్లస్టర్ల వారీగా కేటాయించబడిన బసు ్సల సంఖ్య వాటి ద్వారా హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు సచివాలయ పార్టీ కన్వీనర్ దేవరాజు, జయపురం సంజీవ, మరుట్ల ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు

# నేషనల్ వర్క్ షాప్‌కి జడ్పిటీసీ భాస్కర్ ఎంపిక

బుక్కరాయసముద్రం జనవరి 17 ప్రభాతవార్త

హెల్తీ గ్రామ పంచాయితీ నేషనల్ వర్క్ షాఫ్‌కు అనంతపురం జిల్లా తరుపున బుక్కరాయసముద్రం జడ్పీటీసీ నీలం భాస్కర్ ఎంపికైనారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జనవరి 18,19 తేదిల్లో రెండు రోజులపాటు హెల్తీ గ్రామపంచాయితీ నేషనల్ వర్క్‌షాప్ అనే కార్యాక్రమం నిర్వహించ నున్నారు.అందులో భాగంగా జిల్లా తరుపున ఎంపిక కావడం జరిగింది.ఈ నేషనల్ వర్క్ షాఫ్‌కి రాష్ట్రల నుండి జిల్లా అదికారులు,మండల అదికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొననున్నారు.



నీలం భాస్కర్ ఫైల్‌ఫోటో

# సామాజిక సమత సంకల్పం ర్యాలీ



ర్యాలీ చేస్తున్న అధికారులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి ఆధ్వర్యంలో బుధవారం సామాజిక సమతా సంకల్పం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ.. ఈ నెల 19వ తేదిన విజయవాడలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ గావించే సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టి సామాజిక సమత సంకల్పం, సంతకాల సేకరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా కోశాధికారి శ్రీనివాస్‌నాయక్, వైస్ ఎంపిపి విజయ, ఈఓఆర్డి మురళీ కృష్ణ, శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, ఓబిరెడ్డి, వెంకటరమణ, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ప్రపంచ దేశాలకే ఆదర్శం

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహప్రతిష్ట ప్రపంచ దేశాలకే ఆదర్శమని వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 19వ తేదిన ఆవిష్కరించనున్న 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట దేశంలోనే కాదు యావత్‌ప్రపంచంలోనే ఆదర్శమని వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దామని ఆయన ఆశయ సాధనే రాబోయే తరాలకు స్పూర్తిగా నిలవాలని, ఈ నెల 19వ తేదిన ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆవిష్కరిం చనున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు జిల్లా నుంచిపెద్ద ఎత్తున తరలిరావాలని వైకాపా నేతలకు పిలుపునిచ్చారు.



రవికుమార్ నాయక్

# పందెం రాయుళ్లు అరెస్టు - ఎస్ఐ చంద్రశేఖర్

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామ శివారులో కోడి పందేలు ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేసినట్లు శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన పత్రికా సమావేశంలో మా ట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పీ పర్యవేక్షణలో, శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉత్తర్వుల మేరకు తనకు అందిన సమాచారం మేరకు ఆకులేడు గ్రామ శివారులో కోడి పందెలు ఆడుతున్న ఏడు మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి 3,200 రూపాయల నగదు, ఐదు మోటారు సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వారిని కోర్టుకు అప్పజెప్పడం జరిగిందన్నారు.



ఎస్ఐ చంద్రశేఖర్

# అనంత నగరంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు

## - ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహానికి అలంకరణ



ఏర్పాట్లను చేస్తున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

.తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకు డు ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న విగ్రహం చుట్టూ అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర అధ్యక్షుడు మారుతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాయల్ రఘు, తెలుగు అధికార ప్రతినిధి రాంబాబు, బోయపాటి బలప్పసున్నం శ్రీనివాసులు, నాయీబ్రా హ్మణ నాయకులు మల్లికార్జున, తెలుగు నాయకులు గోవిందు, సురేష్ రాయల్, మంచి తదితరులు పాల్గొన్నారు.

---

# బైకు ప్రమాదంలో యువకుడు మృతి

తాడిమర్రి, జనవరి 17ప్రభాతవార్త

తాడిమర్రిమండలం మోదుగుల కుంట గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో బోల్తాపడి సాకే సుదర్శన్ (22) మృతి చెందినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, సాకే నరసింహులు కుమారుడు సాకే సుదర్శన్ గంగాధర్ కుమారుడు నరేంద్ర ఇరువురు తాడిమర్రికి వచ్చి పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో మోదుగుల కుంట గ్రామానికి వెళ్తుండగా పోతులయ్య స్వామి గుడి సమీపంలో జరిగిన ప్రమాదంలో బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో సాకే సుదర్శన్ మృతి చెందగా నరేంద్రకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరింత మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన సురేంద్ర

# పవన్‌కళ్యాన్, చంద్రబాబును విమర్శించే స్థాయి కాదు

## - బైరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 17 ప్రభాతవార్త

అనంతపురం నియోజకవర్గం నారాయణపురం పంచాయతీలో వైసిపి నిర్వహించిన ఎద్దుల పోటీల కార్యక్ర మానికి వచ్చిన వైసిపి నాయకులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తన స్థాయికి మించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును విమర్శ ించడాన్ని జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం రాంనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్యలు మాట్లాడుతూ ఆవు చేను మేస్తే దూడ గట్టున మేస్తుందా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదు ర్కొనే దమ్ము ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలు చేస్తుంటే ఆయన అడుగులకు మడుగులొత్తే బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అంతకు మించి ఇంకేం మాట్లాడుతారన్నారు. సంక్రాంతి సంబరాల్లో ఎద్దుల పోటీకి వచ్చిన తెలుగువారి సంస్కృతి గురించి కాకుండా ఎక్కడికి వెళ్లినా జనసేన, టిడిపిని విమర్శించాలన్న వైసిపి సంస్కృతిని పాటించారన్నారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఓటమి భయంతో అభద్రత భావంతో పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై వ్యాఖ్యలు చేశారన్నారు. కర్నూల్ నుండి వచ్చి అనంతపురంలో పిచ్చి ప్రేలాపనలు పేలితే నారాయణపురం ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. పవన్‌కళ్యాణ్ చెప్పినట్లు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపిని ఈ ఎన్నికల్లో ఓడించి మోకాళ్లపై కూర్చోబెడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అవుకు విజయ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్య దర్శులు అంజి, ఆకుల అశోక్, నాయకులు విజయదేవ రాయల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

# విద్యాశాఖ కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

## - డిఇఓకు ఎస్సీ, ఎస్టీహెచ్‌ఎం, ఎంఈఓ సంఘం వినతి

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న పదోతరగతి పరీక్షలు, ఇతర పరీక్షల డ్యూటీలు, ప్యానల్ ఇన్స్‌పెక్షన్‌లు, సైన్స్ సెంటర్ వారి కార్యక్రమాలు, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోనడిచే వివిధ కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు తగిన ప్రాధాన్తయ కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, హశ్రీచ్‌ఎం, ఎంఈఓ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం డిఇఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారుల సంఘం అనంతపురం విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడిచే అన్ని రకాల కార్యక్రమాలలోనూ తమ వతు భాగస్వామ్యాన్ని తీసుకోవడం జరుగు తుందన్నారు. కానీ ఈ మధ్య కాలంలో జరిగిన డిసిఇబి, డివైఈఓ ప్యానల్ ఇన్స్‌పెక్షన్, సైన్స్ సెంటర్ కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు తగిన ప్రాధాన్తయ ఇవ్వడం లేదన్నారు. తాము గత 12 సంవత్సరాలుగా అన్ని రకాల ప్రోగ్రాములలోనూ మా వంతు కృషిని ఎల్లప్పుడూ విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారికి అందిస్తున్నావన్నారు. కాబట్టి ఇప్పుడు కూడా మాకు జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ద్వారా జరిగే ఎస్ఎస్‌సి, ఇతర పరీక్షల డ్యూటీలు, అన్ని విద్యా శాఖ సంబధమైన కార్యక్రమాల లలోనూ మమ్మల్ని భాగస్వా ములు చేయాలని కోరారు. అదే విధంగా రిపబ్లిక్‌డే, ఆగస్టు 15 కార్యక్రమాలలో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్ ద్వారా అందించే బెస్ట్ పర్ఫార్‌మెన్స్ అవారుల కేటాయింపులో జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ద్వారా ఎస్సీ, ఎస్టీ హెడ్‌మాస్టర్లకు, ఎంఈఓ-1లకు, ఎంఈఓ-2లకు అవార్డులు ఇచ్చే లాగా మాకు సహకరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ప్రధానోపాధ్యా యులు, మండల విద్యాశాఖ అధికారుల సంఘము ఎల్లప్పుడూ జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోజరిగే పరీక్షలు ఇతర కార్యక్రమాలలో వెన్నుదన్నుగా ఉండటానికి సిద్దంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు తార చంద్రనాయక్, రామచంద్ర, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# దేశానికే ఆదర్శంగా సిఎం జగన్ సామాజిక విప్లవం

## - మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తు న్న సామాజిక విప్లవం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణకు సంఘీభావంగా బుధవారం జెడీ ్ప కార్యాలయ సర్కిల్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి మేయర్‌తో పాటు కమిషనర్ వై.మేఘ స్వరూప్, డిప్యూటి మేయర్ వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో పలు వురు కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల అభివృ ద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి బడుగుబలహీన వర్గాల కోసం నిరంతరం చేస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇంటింటికి విద్య,వైద ్యం అందించే లక్ష్యంగా అడుగులు వేస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

# జగనన్న అరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

## - వైద్య శిబిరాన్ని పరిశీలించిన కమిషనర్ మేఘ స్వరూప్

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై. మేఘ స్వరూప్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బుడ్డప్పనగర్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్యసేవలు ఎంతో మంది సద్వినియోగం చేసుకున్నారని, ఓపి జాబితాను పరిశీలించి, ఎంతమంది జిల్లా, నెట్ వర్క్ కేంద్రాలకు సిఫారసు చేశారన్న అంశంపై ఆరా తీశారు. అదేవిధంగా వైఎస్ఆర్ నగర ఆరోగ్య కేంద్రాలు నగరంలో ఎన్నివున్నాయని, అందులో అందజేస్తున్న వైద్యసేవలపై డిఐఓ డాక్టర్ యుగంధర్, అదనపు కమిషనర్ రమణారెడ్డిలు కమిషనర్‌కు వివరించారు. వైద్యం కోసం వచ్చేవారి పట్ల అధికారయంత్రాంగం చిత్తశుద్ధితో సేవలు అందిచాలన్నారు.



సురక్షా శిబిరాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ మేఘస్వరూప్

# ఘనంగా కొనకొండ్ల రాజేస్ పుట్టిన రోజు వేడుకలు

కూడేరు, జనవరి 17 ప్రభాతవార్త

భాజపా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు, ఉరవకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కొనకొండ్ల రాజేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ శ్రేయోభిలాషులు అభిమానులు, భాజాపా నాయకులు ఆర్ఎస్ఎస్ సంఘ నాయకులు మధ్యన భారీ కేక్ కట్ చేసి ఆయన కార్యాలయములో పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులు, మిత్రులు భాజాపా నాయకులు మాట్లాడుతూ.. కొనకొండ్ల రాజేష్ ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, ఆపదలో ఉన్న పేదవారికి తనవంతు సహాయం చేసే లాగా ముక్కోటి దేవతలు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు, భాజాపా నాయకులు

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 17 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయలు 554వ జయంతి వేడుకలను అనంతపురం జిల్లా కాపు సంక్షేమ సేన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర నా య కులు పేరూరు శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ గ్రంధి దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, అనంతపురం అర్బన్ నియోజక వర్గం ఇన్ చార్జ్ పున్నం రమేష్, కార్యదర్శి జక్కిరెడ్డి రామ్మోహన్, కాపు సంక్షేమ సేన మహిళా నాయకురాలు పేరూరు మహాలక్ష్మి, జె.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **665/2023-24 to 730/2023-24/TO/ General Funds, NCAP & MP LADS** |
| 2. | Scope of work | Construction of CC Roads, Drains & Culverts, CC & BT Patches, Cost of Compound Wall, Procurement of Computers, Loud Speaker & Accessories, Const. of Lift Room, Repairs & Maintenance of Vehicles, Development of Parks, Laying of Paver blocks, Engaging of Excvator, JCB &Tractor, Maintenance of water supply, Const. of Community Hall & Laying of Pipeline |
| 3. | Estimate Cost Ranging | **Rs. 1.29 to 40.00 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

# టిడిపి నుంచి వైకాపాలోకి చేరిక

రాప్తాడు, జనవరి 17 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోనే బోగిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కురుబ క్రరే నగేంద్ర, క్రరే ముత్యాలప్ప, క్రరే వన్నురప్ప, క్రరే రామలింగయ్య, వైఎస్ఆర్‌సిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితోనే రాప్తాడు నియోజ కవర్గం అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు.



వైకాపాలో చేరుతున్న టీడీపీ నేతలు

# సమస్యలు పరిశీలించేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

## - అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్

నల్లచెరువు, జనవరి 17, ప్రభాతవార్త:

నల్లచెరువు ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట మండలాలలో ఉన్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో భాగంగా 37వ రోజు నల్లచెరువు బస్టాండ్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్స్‌కు సిపియం నాయకులు ర్యాలీగా పాల్గొని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి చేరుకొని సిడిపిఓ గంగరత్నమ్మ, రఫీఉన్నిషకు సమాధాన ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మెను తాత్కాలికంగా పైచెయ్యి కోసం మాత్రమే ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప గత 37 రోజులుగా తమ న్యాయపరమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం సమ్మె చేస్తు న్న చిరుద్యోగులపై జిఓ నెంబర్ 2ను ప్రయోగించి ఎస్మా చట్టం క్రింద వివిధ రకాల నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురి చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని అనడం చూస్తే ఈ ప్రభుత్వానికి చిత్తుశుద్ధి లేదని స్పష్టమవుతోంది అని ఆవేధన వ్యక్తం చేశారు. కానీ ఈ ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు సృష్టించినా మా సమస్యల్ని పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని ఈ ప్రభుత్వం ఎన్ని రకాల నోటీసులు ఇచ్చినా అన్ని నోటీసులకు సమాధానంగా ఈ రోజు నల్లచెరువు ప్రాజెక్ట్ సిడిపిఓకు రిప్లేనోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇకనైనా ఈ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల సానుకూలంగా స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, వేమన్న, రైతు సంఘం నాయకులు శివన్న, శ్రీరాములు, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి. లక్ష్మీదేవి, భాగ్యమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.



షోకాస్ నోటీసులకు సమాధాన పత్రాలతో ర్యాలీగా బయల్దేరిన అంగన్‌వాడీ కార్యకర్తలు

# ఘనంగా కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

04ATP17_04ATP17.qxd 17-01-2024 PM 11:35 Page 1



## 19 నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే దుద్దుకుంట పర్యటన

పుట్టపర్తిటౌన్, జనవరి 16, ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్ఆర్ రైతు విజయసంకల్ప పాదయాత్ర ఈ నెల 19 నుండి నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ పాదయాత్ర నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని నల్లగొండ రిజర్వాయర్ వద్ద పైలాన్‌ను ఆవిష్కరించి ప్రారంభిస్తారన్నారు. ఎమ్మెల్యే నల్లమాడ మండలం దేవరగుళ్ళు వద్ద భూమి పూజ చేసి ప్రారంభిస్తారన్నారు. ప్రధానంగా 193 చెరువులను నింపడానికి ప్రభుత్వం 864 కోట్లు మంజూరు చేసి జీవో విడుదల చేసిన నేపథ్యంలో ఈ విజయ సంకల్పయాత్ర కొనసాగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. 19న నల్లమాడ మండలం యనమల వారిపల్లి క్వార్టర్స్ నుండి ఈ పాదయాత్రను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, రెండవ రోజు నల్లమాడ మండలం కురుమల నుండి పాదయాత్ర మొదలు పెడతారన్నారు. అదే రోజు ఓడిసి మండలానికి చేరుకొని అక్కడి నుండి దొన్నికోటకు మధ్యాహ్నం 1 గంటకు అమడగూరు మండలంలోని వెంకటనారాయణపల్లి క్రాస్ వద్దకు చేరుకుంటారన్నారు. మూడవ రోజు మండల కేంద్రమైన అమడగూరు నుండి పాదయాత్ర కొనసాగిస్తూ అదే రోజు ఓడి చెరువు చేరుకుంటారని, 5వ రోజు ఓడిసి మండల కేంద్రంలోని గ్రామాల మీదుగా పుట్టపర్తి గ్రామీణ ప్రాంతాలకు చేరు కుంటారన్నారు. 6వ రోజు పెడపల్లి నుండి ప్రారంభించి కొత్తనిడుమామిడికి చేరుకుంటా రని, 7వ రోజు అక్కడి నుండి పాద యాత్ర ప్రారంభిస్తూ కొత్తచెరువు మండలంలోని తలమర్లకు చేరుకుం టారన్నారు. 8వ రోజు కొత్తచెరువు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి మండల కేంద్రమైన కొత్తచెరువుకు చేరుకుంటారని, అక్కడి నుండి బుక్కపట్నం, జానకంపల్లి, కర్ణాటక నాగేపల్లికి చేరుకుం టారన్నారు. 9వ రోజు వీరచిన్నయ్యగారిపల్లి నుండి వెంగళమ్మ చెరువు, చెర్లోపల్లికి చేరుకుంటారన్నారు. దీంతో పాదయాత్ర ముగుస్తుందని, చెర్లో పల్లిలో భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగు స్తుందన్నారు. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 163.1 కిలో మీటర్ల మేర 13 గ్రామాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

## గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్ , జనవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 26వతేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయ వంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టక్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ గాయత్రీదేవి, ఎఎస్‌పి హను మంతు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని పోలీసుపెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలియచేసే లా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాల న్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అతి థులకు కుర్చీలు ఏర్పా టు, కార్యక్రమానికి వచ్చే వారికి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఒ గ్రంధి వెంకటేష్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎం హెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎల్ పాల్ రవికుమార్, ఐ అండ్ పిఆర్ డిఐపి ఆర్ఒ గురుస్వామిశెట్టి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగో పాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, డిఎస్ఒ శోభారాణి, జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజా రావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, చేనేత జౌళిశాఖ ఏడి అప్పాజీ, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘు నాథరెడ్డి, ఏపిఎం ఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎఎస్‌డిసి వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిటిసి వీర్రాజు, డిఇఒ నాగ రాజు, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



హాజరైన అధికారులు

## ప్రధాని పర్యటన విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

### - జిల్లాఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జనవరి 16, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలోని పాలసముద్రం వద్ద నాసిన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేశ ప్రధాన నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్క అధికారికి కృతజ్ఞతలు తెలియస్తున్నట్లు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. భారత ప్రధాని నరేంద్రమడి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వంటి ప్రముఖులు విచ్చేసిన ఈ కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి, అడిషనల్ డిజి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగం, సీనియర్ పోలీసు అధికారులు, రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి విచ్చేసిన పోలీసు యంత్రాంగానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి లేపాక్షి ఆలయం, నాసిన్ కేంద్రం, శ్రీసత్యసాయి విమానాశ్రయం తదితర ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇందుకు 17 మంది ఎస్‌పిలు, 11 మంది అదనపు ఎస్‌పిలు, 38 మంది డిఎస్‌పిలు, 142 మంది సిఐలు, 319 మంది ఎస్ఐ లు, 917 మంది ఎఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు, 1563 మంది కానిస్టేబుళ్ళు, 177 మంది మహిళా పోలీసులు, 626 మంది హోంగార్డులు, శ్రీసత్యసాయి జిల్లా అనంత పురం, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, వైఎస్ ఆర్ కడప, అన్నమయ్య, గుం టూరు, పట్నాడు, బాపట్ల, ప్ర కాశం, నెల్లూరు జిల్లాలకు చెం దిన 3796 సివిల్ పోలీస్ సిబ్బ ంది, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎఆర్ అదనపు ఎస్ పి ఒకరు, డిఎస్‌పిలు 8 మంది, ఆర్ఐలు 13 మంది, 30 మంది ఆర్ఎస్ ఐలు, 167 మంది ఎర్ ఎస్ఐలు, స్పెషల్ పార్టీ ఫోర్స్ 5మంది, 5 గ్రేహౌం డ్స్ యూనిట్‌లు, 5 అక్టోపస్ యూనిట్లు, ఎస్‌డిఆర్ఎఫ్ 2 యూనిట్లుతో పా టు పది జిల్లాలనుండి దాదాపు 5 వేల మంది సిబ్బంది పైడి ఈ పర్యటన కు బందోబస్తు పోలీసు బృందాలకు విధులు కేటాయించినట్లు తెలియజేశారు.



ప్రధానికి సెల్యూట్ చేస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి, చిత్రంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

## వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతోనే టీడీపీలోకి చేరికలు

### - ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ - నారాయణపురంకు చెందిన 10 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానం

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చకే అనేక మంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కూడేరు మండలం పి.నారాయణపురంకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, ఉస్తిలి ఆదినారాయణరెడ్డి, కమ్మేత హనుమంతరెడ్డి, కురుబ బిళ్లే వెంకటేశులు తదితర 10 కుటుంబాలు బుధవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని ఎమ్మెల్యే స్వగృ హంలో తెలుగుదేశం పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని అందరి సహకారంతో ఉరవకొండ నియోజక వర్గాన్ని అభివృద్ధివైపు నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, రమేష్‌రెడ్డి, ముత్యాలరెడ్డి, కేశవరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, హనుమంతురెడ్డి, పి.ఆదినారాయణ, రాజప్ప, లింగరాజు, శీన తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలుకప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

## మహిళ విద్యకు సావిత్రిభాయి పూలే చేసినసేవలు మరువలేనివి - జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

మహిళ విద్య కోసం తొలితరం మహిళ ఉపాధ్యా యురాలిగా సావిత్రి బాయిపూలే చేసిన సేవలు మరువలేనివని జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహ సమీపంలో సావిత్రి భాయి పూలే విగ్రహ ఏర్పాటుకు బుధవారం జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి భాయి పూలే విద్య ద్వారానే స్త్రీ సాధికారత సాధ్యమ వుతుందని భావించిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయిపూలే అన్నారు. జ్యోతిరావు పూలేతో కలిసి ఎన్నో సంఘ సంస్కరణలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని జడ్పీ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం మరువ లేని అంశం అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ నాగరత్నమ్మ, జడ్పీటిసి లు మహేష్, హేమావతి, నాగరాజు, నాగార్జున, హనుమంతు, గోవిందరెడ్డి తోపాటు జడ్పీ డిప్యూటీ సీఈఓ లలితాభాయి తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభా పూలే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ

## ఇంటి పట్టాల పంపిణీ మరింత వేగవంతం చేయాలి

### - గ్రామాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి - అధికారులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశం

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్, ఆత్మకూరు,రాప్తాడు మండలాల్లో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలో మూడు మండలాల సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి గతంలోనే సంబంధిత అధికారులకు ఆదేశించారు. సచివాలయాల వారీగా ఆ సమస్యలు ఏ మేరకు పరిష్కారమయ్యాయో అడిగి తెలుసుకున్నారు. పట్టాల విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయొద్దండి, ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా అన్నారు. గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు సమస్యలు ఉండకూడదు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు ఏర్పాటు చేయండి, పోల్లు షిఫ్టింగ్ విషయంలోనూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

## సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ జగనే రావాలి

### - మంత్రి ఉషాశ్రీ చరణ్

రొద్దం, జనవరి 17 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ జగనే రావాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. బుధవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని సానిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రికి ప్రజలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి జగన్ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని నల్లూరు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలహారం వేసి అనంతరం ఆంజినేయస్వామి దేవస్థానంలో గ్రామస్తుల తోపాటు పూజలు నిర్వహించి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని దేవుడిని కోరుకొని గ్రామంలో ఆత్మీయ పలకరింపు యాత్రని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

## నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.మేఘస్వరూప్





కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మేఘస్వరూప్, అభినందనలు తెలుపుతున్న అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి తదితరులు

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త

నగరపపాలక సంస్థ కమిషనర్‌గా వై.మేఘస్వరూప్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయ న ఐఎఎస్ అధికారి హోదాలో ఇక్కడ బదిలీ నిమిత్తం విధులు నిర్వర్తించనున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరప్రజల సంక్షేమం కోసం మౌళికవసతులు కల్పన, నగర పరిశుభ్రత, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. అనంతరం అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటి కమిషనర్ సావిత్రి, ఇన్‌చార్జ్ ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డితో పాటు ఆయా విభాగాల అధిపతులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలతో స్వాగతం పలికారు.

## జగన్‌పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది

### - ప్రస్తుతం చంద్రబాబు తప్ప ఎవరూ రాష్ట్రాన్ని కాపాడలేరు - అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### - ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, జనవరి 17 ప్రభాతవార్త

జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం మాదాపురం పంచాయితీ పరిధజలో కొత్తగాది కుంట గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటి వద్ద అందజేసి ఏ ఇంట ఎన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నది వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మినీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి మహిళలకు సంబంధించిన పథకాల గురించి ఎక్కువగా ప్రచారం చేశారు. మరోసారి ఇలాంటి పాలన రాకుండా ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థి తుల్లో చంద్రబాబు మాత్రమే కాపాడగలరని ఆమె అభిప్రాయపడ్డారు. రాప్తాడుతోపాటు రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ జెండా ఎగరబోతోందని, వైసీ పీకి ఇక మూడు నెలలు మాత్రమే గడువు ఉందని ఆమె కామెంట్ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం చెబుతున్న ప్రతి హామీని నెరవేరు స్తుందని సునీత స్పష్టం చేశారు.





బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## అందరి సహకారంతో పదవీ కాలాన్ని సంతోషంగాపూర్తి చేశా - విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ వైస్ ఛాన్స్‌లర్‌గా తన మూడేళ్ల పదవీ కాలాన్ని అందరి సహకారంతో సమర్ధవంతంగా, సంతోషంగా పూర్తి చేయగలిగానని విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ విసి రంగ జనార్ధన్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్ లో జెఎన్‌టియుఏ విసిగా రంగ జనార్ధన్ పదవీ కాలం ముగియడంతో బుధ వారం ఆయను ఘనంగా సత్కరించారు. రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్ ఆధ్వర్యంలో జెఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సి పాల్, యూనివర్సిటీ డైరెక్టర్ బోధన బోధనేతర సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ..తన మూడేళ్ల పాలనలో జెఎన్టఇ యుఏ ఇంజినీరింగ్ కళాశాల 75 సంవత్సరాల వార్షికోత్సవాన్ని నిర్వహించడం మధురానుభూతిని మిగిల్చిందన్నారు. ప్రతి ఉద్యోగి తమవంతు సహాయ సహకారాన్ని అందించారని విసిగా ఇక్కడ పని చేసిన కాలాన్ని మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుఏ అభివృద్ధికి రంగ జనార్ధన్ చేసిన కృషిని రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ విజయ్‌కుమార్‌లో గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పలు విభాగాల హెచ్‌ఓడిలు, బోధన, బోధనే తర, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



విసి రంగ జనార్ధన్‌ను సత్కరిస్తున్న అధికారులు

## జెఎన్‌టియుఏ అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం - విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ అభివృద్ధిలో ఆప్కాస్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని జెఎన్‌టియుఏ విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్టఇయుఏ నూతన పరిపాలన భవనంలో బుధవారం ఆప్కాస్ ఉద్యోగుల అసోషియేషన్ కార్యాలయాన్ని విసిరంగ జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. ఉద్యోగులు అందరూ పరస్పరం సహకరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో పని చేయాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్ధికోసం సహకరించిన ఆప్కాస్ సిబ్బంది అందరికీ ఈసందర్భంగా విసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్‌ను ఆప్కాస్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెఎన్‌టియుఏ ఆప్కాస్ ఉద్యోగుల అసోషియేట్ ప్రెసిడెంట్ శిరీష్‌రెడ్డి, కార్యదర్శి వెంకటరాముడు, ట్రెజరర్ రహంతుల్లా, వైస్‌ప్రెసిడెంట్ కిష్టయ్య, జాయింట్ సెక్రెటరీ సాయి నాథ్, కన్వీనర్ దివాకర్, విసి మెంబర్లు వెంకటరాముడు, మధుసూద న్‌రెడ్డి, పవన్‌కుమార్, రవిశంకర్, శశికళ, లక్ష్మిదేవి, సంజీవరెడ్డి, భాను, ఉద్యోగస్తులు జగన్‌మోహన్‌రెడ్డి, హర్షవర్దన్ తదితరులు పాల్గొన్నారు.



ఆప్కాస్ ఉద్యోగులతో విసి రంగ జనార్ధన్

## తెలుగుదేశంలో టికెట్ల విషయాన్ని చంద్రబాబు త్వరగా తేల్చాలి

( మొదటి పేజీ తరువాయి ) మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరుపున రాబోయే ఎన్నికల్లో ఎవరిని బరిలో దింపుతారో అన్నది అభ్యర్థులు ఎవరన్నది తమ నేత చంద్రబాబునాయుడు త్వరగా తేల్చాలని అభిప్రాయ పడ్డారు. అభ్యర్థులు ఎవరన్నది త్వరగా తేల్చితే.. జనంలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. చివరి నిమిషంలో టికెట్టు వచ్చినా చంద్రబాబును చూసి ఓట్లు వేస్తారు. తాము గెలిచిపోతామన్న ఊహల్లో చాలా మంది టిడిపి నేతలు ఉన్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎంత మంది జనాల్లో తిరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి కొన్ని స్థానాల్లో మార్పులు చేయడం, కొత్తవారికి అవకాశం ఇవ్వడం, ఏదో విధంగా అభ్యర్థులను ప్రకటిస్తూ జనాల్లోకి పంపుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా త్వరగా టికెట్లను ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో యువతకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని అందులో భాగంగా అభ్యర్థుల ఎంపిక ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జెఎన్‌టియుఏ విసిగా శ్రీనివాసరావు నియామకం

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ నూతన విసిగా జివిఆర్ శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్‌టియుఏ విసిగా పని చేస్తున్న రంగ జనార్ధన్ పదవీ కాలం బుధవారంతో ముగియడంతో నూతన విసిగా ఆంధ్ర యూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్‌లో పని చేస్తున్న శ్రీనివాసరావును నూతన జేఎన్‌టియుఏ విసిగా నియమించారు. మూడేళ్ల పాటు జెఎన్‌టియుఎ విసిగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పొందు పర్చారు.



శ్రీనివాసరావు

## డబ్బు సంచులతో వస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త

( మొదటి పేజీ తరువాయి ) ప్రతిచర్యలకు వైసీపీ విలవిలలాడిపోతోందన్నారు. ఏ మాత్రం కూడా ఈ పరిస్థితుల మీద కనీస కరుణ చూపని వైసీపీ మళ్లీ కదిరి నియోజకవర్గ ప్రజలు, వైసీపీ శ్రేణుల మీద కావచ్చు, బలవంతంగా వారి ఆలోచనలను అభిప్రాయాలను కొనసాగించే కార్యక్రమం చేస్తున్నారని ఈ విషయాన్ని ఆలోచన చేసుకుని తిరగబడాలన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేరికలు ఉన్నాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, బలవంతంగా ఎవ నీ చేర్చుకోలేదన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గం లో టీడీపీ గెలవబో తోందని ఆ విషయం స్పష్టంగా నాయకులు, ప్రజలకు తెలుసన్నారు. మార్పు రావాల ని కోరుకుంటున్నారని అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారన్నారు. నాయక త్వాన్ని నిర్ణయించే అధిష్టానం కావచ్చు, వారి చెప్పు చేతుల్లో ఉండే ఇన్‌చార్జ్ మంత్రు లకు చెంప పెట్టు మారే పరిస్థితి, తట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మరొక్కసారి రాచరికపు పోకడలకు అనుగుణంగా హిందూపురంలో ఐదు రోజులు, మళ్లీ కదిరికి పంపిస్తున్నారని, పరాయివారి ఆలోచన మనకు అవసరమా అని తెలిపారు. కులాన్ని మతాన్ని అడ్డు పెట్టుకుని అతివిశ్వాసంతో, అహంకారంతో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. డబ్బు సంచులతో వస్తున్నారని మూడు రోజుల పాటు తిష్టవే సి ఈ తతంగాన్ని జరపడానికి చూస్తున్నారని తెలిపారు. కదిరి ప్రజలు చాలా విజ్ఞులని ఇతరుల పెత్తనం సహించరన్నారు. నాయకుల ఇళ్లకు వస్తారు.. మన పార్టీ అంటారు, బంధుత్వాలు పలుకుతారు, డబ్బులు ఆశ చూపుతారు తస్మాత్ జాగ్ర త్తగా ఉండాల న్నారు. గతంలో రెడ్డి సామా జిక వర్గం జగన్ మా వాడని అందలం ఎక్కించారని, తర్వాత నిండా ముం చేశారని ఆరోపించారు. సజ్జల, విజ యసాయిరెడ్డి, పెద్ది రెడ్డి రామ చంద్రారెడ్డి, వైవి.సు బ్బా రెడ్డిలు మాత్రమే లబ్ధి పొందా రని గుర్తు చేశారు. వీరి స్వార్థ కోసం స్థానికంగా ఉన్న నాయకత్వాన్ని గొంతు కోసి అయినా లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. డబ్బులు ఇస్తే తీసుకోండని వైసీపీ శ్రేణుల విజయాన్ని ఆసరాగా తీసుకుని అక్రమంగా, అడ్డగోలుగా వా్యపారాలు చేసి అక్రమంగా డబ్బులు సంపాదించారని విమర్శించారు. స్థానికంగా మన ఆలో చనలకు భిన్నంగా వారి ఆలోచనలను రుద్దితే తిప్పికొట్టాలన్నారు. కుల మతాల మోజు, మత్తులో పడద్దండని విజ్ఞప్తి చేశారు. పేదలకు, పెత్తం దారులకు జరుగుతున్నటువంటి యుద్ధమే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కలిసి మెలిసిగా పోరాటం చేయడానికి కలిసి రావాలని పార్టీలోకి చేరుతున్న వారికి మనసూ ర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీలోకి చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

## సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యం

( మొదటి పేజీ తరువాయి ) కల్పించామన్నారు. తాను శాసనసభ్యుడిగా ఒక్కసారి కూడా శాసనభకు గైర్హాజరు కాకుండా 78 సార్లు సమస్యలపై మాట్లాడానని, బుడగ జంగాలు, అగ్రిగోల్డ్, అభయ గోల్డ్ అంశాలతోపాటు నగర సమస్యలపై అనేకసార్లు మాట్లాడమన్నారు. నగరంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించాలని సంకల్పంతో ఆరువేల టిడ్కో ఇల్లు 80 శాతం పూర్తి చేశామని, వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు దగ్గరపడుతున్నమిగిలిన శాతం పూర్తి చేసిన పేదలకు ఇవ్వకుండా జాప్యం చేస్తుందనానరు. విధ్వంసకర పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని బిసిలకు రాజకీయ జీవితం ఇచ్చింది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే అని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసినదంతా ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని మళ్లీ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందామనా న్నరు. కార్యక్రమంలో సాలార్ బాషా, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, దలవాయి వెంకటనారాయణ, డిస్కోబాబు, బుల్లె శివబాల, ఆవుల కృష్ణయ్య, విజయశ్రీరెడ్డి, గుంజే నాగరాజు పోతుల లక్ష్మినరసింహులు, నెట్టాన్ చంద్ర, వడ్డే సరళ, వడ్డే మూర్తి, దళవాయి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



జయహో బిసి కార్యక్రమానికి హాజరవుతున్న నాయకులకు స్వాగతం పలుకుతున్న టిడిపినేతలు



కార్యక్రమానికి హాజరైన ప్రజలు